తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 1 జూలై 2025 | పేజీలు : 08
Follow :

## పేదల ఇండ్లు కూల్చడానికేనా
# ఇందిరమ్మ రాజ్యం?

### హైడ్రా పేరుతో కాంగ్రెస్ రాచరిక పాలన

- 30 ఏళ్ల కాలనీ ప్రజలకు ఇండ్లకు పర్మిషన్ అవసరమా?
- జెంంసి బిజెపి ఆధ్వర్యంలో పోరుబాట
- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్



➤ మెయిన్‌లో..

## మహిళా శిశు సంక్షేమ శాఖకు అదనపు
# నిధులు మంజూరు చేయండి

- కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవిని విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి సీతక్క భేటీ
- రాష్ట్రంలో వినూత్న పథకాలు అమలు చేస్తున్నారంటూ ప్రశంస





- విషతుల్యమైన నీటి దందాకు హైడ్రా బ్రేకులు
- బోర్లను తొలగించి.. నీటి ట్యాంకర్ల సీజ్ చేసిన హైడ్రా
- హైడ్రా విధులకు ఆటంకం కలిగిస్తున్న వెంకటేష్‌పై కేసు

## సున్నం చెరువు
# ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్, (జనంసాక్షి) : సున్నం చెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా స్పీడప్ చేసింది. ఈ క్రమంలో ఫుల్ ట్యాంక్ పరిధిలో మిగిలిన ఆక్రమణలను సోమవారం తొలగించింది. విషతుల్యం అని తెలిసినా.. సున్నం చెరువు ఆవరణలో బోర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంది. పదుల సంఖ్యలో ఉన్న బోర్లను తొలగించడమే కాకుండా.. ట్యాంకర్లను సీజ్ చేసింది. బోర్లుకు ఆనుకుని వేసిన షెడ్డులను కూడా హైడ్రా తొలగించింది. పీసీబీ ద్వరా పరీక్షలు చేయించి.. అక్కడి నీరు చాలా ప్రమాదకరమని వివరించినా పట్టించుకోకుండా నీటి దందా చేస్తున్నవారిపై కేసులు పెట్టింది. ఎవరి ఆరోగ్యాలు ఎలా పాడైనా ఫర్వాలేదు.. తన నీటి వ్యాపారం కొనసాగడమే చాలు అని హైడ్రా విదులకు ఆటంకం కలిగిస్తున్న వెంకటేష్‌పై మాధాపూర్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వెంకటేష్‌ను మాధాపూర్ పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు.

### పర్మిషన్లు ఇచ్చాక కూల్చేయటమేంటీ? : అరికెపూడి గాంధీ

మాదాపూర్ సున్నం చెరువు వద్ద హైడ్రా చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలను స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అడ్డుకున్నారు. అక్రమ ఆక్రమణల తొలగింపులో భాగంగా హైడ్రా అధికారులు సున్నం చెరువు పరిసరాల్లోని కొన్ని గుడిసెలను కూల్చివేశారు. అక్రమంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్లను తొలగించి, వాటర్ ట్యాంకర్లను సీజ్ చేశారు. అయితే, స్థానిక ప్రజల తరపున జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే గాంధీ, బఫర్ జోన్ స్పష్టంగా గుర్తించకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదని వాదించారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

➤ మెయిన్‌లో..

# లైటస్ మ్యూజిక్‌ను ప్రారంభం

- లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియా సీఈఓగా నియమితులైన సాయి రామకృష్ణ ముదిగొండ



**హైదరాబాద్, జూలై 01(జనంసాక్షి):** ఆవిష్కరణ-ఆధారిత వ్యాపార నమూనాకు ప్రసిద్ధి చెందిన లైటస్ టెక్నాలజీస్, తమ మీడియా,వినోద విభాగం, లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియాను అధికారికంగా ప్రారంభించినట్లు వెల్లడించింది. దీనితో పాటుగా సంగీత ఉత్పత్తి, పంపిణీ, కళాకారుల అనుసంధాని తపై దృష్టి సారించిన శక్తివంతమైన నూతన విభాగం లైటస్ మ్యూజిక్‌ను కూడా ప్రారంభించింది. లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియాకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎం సాయి రామకృష్ణ (ఎస్ఆర్ కె) నాయకత్వం వహించనున్నారు. మీడియా, వినోదం, క్రీడలు, టెలికాం, ప్రకటనల రంగాలలో 25 సంవత్సరాలకు పైగా నాయకత్వ అనుభవంతో, సాయి రామకృష్ణ వ్యూహాత్మక వ్యాపార అభివృద్ధి నైపుణ్యం, కంటెంట్ పర్యావరణ వ్యవస్థలపై లోతైన అవగాహన, పలు ప్రాంతాలలో కార్యకలాపాలను విస్తరించతగిన నిరూపితమైన సామర్థ్యాన్ని తీసుకువస్తారు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న వినోద రంగంలో కీలక పాత్ర పోషించాలనే లైటస్ ఆశయాన్ని అతని నియామకం వెల్లడిస్తుంది. భారతదేశంలోని అత్యంత ఉత్సాహపూరిత సాంస్కృతిక కేంద్రాలలో ఒకటైన హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియా, లైటస్ టెక్నాలజీస్ వినోద దృక్పథానికి కేంద్రంగా నిలుస్తోంది. ఓవర్-ది-టాప్ (ఓటిటి) కంటెంట్, డిజిటల్-ఫస్ట్ వీడియో, ఇమ్మర్సివ్ ఎక్స్ఆర్ ఫార్మాట్‌లు, ఇప్పుడు సంగీతం వంటి ప్రణాళికలతో, సమగ్రమైన వినోద వ్యవస్థను లైటస్ నిర్మిస్తోంది. “ఇది కేవలం స్టూడియో లేదా మ్యూజిక్ లేబుల్‌ను ప్రారంభించడం గురించి కాదు, డిజిటల్ యుగానికి వినోదాన్ని తిరిగి ఊహించుకోవడం గురించి” అని లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియా సీఈఓ సాయిరామకృష్ణ ముదిగొండ అన్నారు. “లైటస్ మ్యూజిక్‌తో, సృజనాత్మకత, సాంకేతికత, సాంస్కృతిక ఔచిత్యాన్ని మిళితం చేసే తదుపరి తరం ఆడియో పర్యావరణ వ్యవస్థకు మేము పునాది వేస్తున్నాము” అని అన్నారు. “మేము మీడియా, వినోద రంగంలోకి వేగంగా విస్తరిస్తున్న వేళ, వివిధ రంగాలలో సాయి నైపుణ్యం, నిరూపితమైన నాయకత్వం ఈ పరివర్తనకు నాయకత్వం వహించడానికి అతన్ని ఆదర్శవంతమైన ఎంపికగా చేస్తాయి” అని లైటస్ టెక్నాలజీస్ సీఈఓ ధర్మేష్ పాండ్యా అన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

### మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం

**తలకొండపల్లి జూలై 01(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను అందించి,పాఠశాలల బలోపేతం కొరకు కృషి చేస్తానని దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం అన్నారు.సోమవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం తన సొంత నిధులు రూ,12 వేల్లను ఖర్చు చేసి విద్యార్థులకు 40 స్కూల్ బ్యాగ్స్ ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు.విద్యార్థులు చక్కగా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు బోధించే పాఠంశాలను చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు.స్కూల్ బ్యాగులు అందించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, మల్లేష్, జంగయ్య, సాయి, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, టీచర్స్ చంద్రశేఖర్, అనంతలక్ష్మి, బౌరమ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**శంకర్ పల్లి జూన్ 30(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య పేర్కొన్నారు. శంకర్ పల్లి మండలం రావులపల్లి కలాన్, సంకేపల్లి గ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లు భవనాల శాఖ రోడ్డు నుంచి రావులపల్లి కలాన్ గ్రామం వరకు రూ. 2.50 కోట్ల నిధులతో చేపట్టే తారు రోడ్డు పనులకు, సంకేపల్లి చౌరస్తా నుంచి గ్రామం వరకు రూ.55 లక్షల ఎంఆర్ఆర్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, శంకర్పల్లి సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, రావులపల్లి కలాన్ మాజీ సర్పంచ్ పావని హనుమంత్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ శ్రీధర్, ఏ. ఈ నందకిషోర్, మండల పంచాయతీ అధికారి గిరిరాజ్, సంకేపల్లి, అంతప్ప గూడ మాజీ ఎంపిటిసిలు మేఘన సంజీవరెడ్డి, కొండా దశరథ్, సంకేపల్లి మాజీ సర్పంచులు కావలి గోపాల్, దేవుని శ్రీనివాసరెడ్డి, భద్రయ్య, ఇందిరా లక్ష్మణ్ ,శంకర్ పల్లి ఎంపిడివో వెంకయ్య గౌడ్, నాయకులు విద్యాధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సాత ప్రవీణ్ కుమార్, సంజీవరెడ్డి, సురేష్ కుమార్, రామయ్య, సత్యనారాయణ రెడ్డి కావలి వెంకటేష్ సత్తయ్య సుధాకర్ వెంకటేష్ మోహన్ రాజు వెంకటేష్ బాలయ్య మల్లేష్ రామయ్య,రావులపల్లి కలాన్ రాములు, పాల్గొన్నారు.



## సమాజంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుంది

- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి
- మండల విద్యాధికారి మల్లేశం



**మోమిన్ పేట జూన్ 30(జనంసాక్షి):** నేటి సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ మండల విద్యాధికారి మల్లేశం పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని వెల్చల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లేశం అధ్యక్షతన వెల్చల్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానో ఉపాధ్యాయులు వాస బా లీశ్వరయ్యపదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి విధులు నిర్వహిస్తూవిద్యార్థులకు ఉపాధ్యాయులకు సమాజంలో అందరి మన్నలను పొందిన వారు శ్రీవాస బాలీ శ్వరయ్య అని కొనియాడారు సమాజం సేవలు అందించి విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు ప్రజలు ముందు హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి మహోన్నత వ్యక్తి వాస బాలీ శ్వరయ్య అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి నరేష్ సంగమేశ్వర్ సంగారెడ్డి సునీత దీప భారతి నరసమ్మ అనురాధ జ్యోతి శైలజ స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి విజయ్ కుమార్ ప్రతాప్ రెడ్డి ఉప్పరి రమేష్ శ్రీనివాస్ ప్రవీణ్ గౌడ్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అలవాట్లే ఆరోగ్యానికి సహాయ పడతాయి

- డాక్టర్స్ డే నివాళి

**ఖైరతాబాద్, జూన్ 30 (జనంసాక్షి) :** లవంగం, తోమర్, ఘంఠి వంటి సాంప్రదాయ ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ) అంగీకార ముద్రను కలి గి ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ వంటి టూత్‌పేస్ట్‌లు ప్రకృతి శక్తి, శాస్త్రీ య మద్దతు యొక్క పరిపూర్ణ మిశ్రమాన్ని అందిస్తాయని డాబర్ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ నోటి ఆరోగ్యం అంటే దంతాల గురించి మాత్రమే కాదు, గుండె ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి, మొత్తం శ్రేయస్సు ఆధారపడి ఉంటుందని అన్నారు. నేడు ఎక్కువ మంది వైద్యులు నోటిలో చాలా పెద్ద ఆరోగ్య సమస్యలు మొదట కనిపిస్తాయని చెబుతున్నా రని అన్నారు. రోజువారీ సంరక్షణ రోజువారీ రక్ష ణగా మారినప్పుడు రోజుకు రెండుసార్లు బాగా బ్రష్ చేసుకోవడం చాలా సులభం అనిపించవచ్చు, కానీ ఇది మన దగ్గర ఉన్న అత్యంత ప్రభావవం తమైన నివారణ సాధనాల్లో ఒకటని అన్నారు.

### ఆనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చే

## 'దస్ పైసా కా పోస్ట్కార్డు' ఆవిష్కరణ

**హైదరాబాద్, జూన్ 30 (జనంసాక్షి) :** 'పోస్టుకార్డు' ఒకప్పుడు ఎంతగానో ప్రాచుర్యంలో ఉండేది. స్నేహితులు, బంధువులు, ఇతరత్రా ఆత్మీయ పలకరింపులు ఈ కార్డు ద్వారానే జరిగేవి. కాలం మారింది. ఈ ఆధునిక కాలంలో అంతా వాట్సాప్ ద్వారానే జరుగుతుంది. ఈ పోస్టుకార్డును ఇతివృత్తంగా తీసుకొని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్, రచయిత, కెప్టెన్ ఎస్ఎన్ అహ్మద్ 'దస్ పైసాకా పోస్ట్కార్డు' పేరుతో ఒక పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని ముఖ్య అతిథి నటుడు, దర్శకుడు వినయ్ వర్మ, గౌరవ అతిథి బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా బేగంపేటలో ఉన్నది ప్లాజా హెూటల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ వర్మ మాట్లాడుతూ అహ్మద్ తన పుస్తకం గురించి చెప్తుంటే అది నన్ను చేతితో రాసిన ఉత్తరాల రోజులకు తీసుకెళ్లిందన్నారు. నా చిన్ననాటి రోజులు, నానమ్మ తన అన్నలకు ఉత్తరాలు రాయమని అడిగిన విషయాలు గుర్తుకు వచ్చాయన్నారు. 'మీరు ఎలా ఉన్నారు?' అనే చిన్న చిన్న మాటలే అయినా, ఆ ఉత్తరాల్లో ఎంతో మమకారం, ఆశ, ప్రేమ నిండి ఉండేవన్నారు. చివర్లో ఆమె సంతకం పెట్టేదన్నారు. అప్పుడే ఉత్తరాలు రాయడం అలవాటు అయిందన్నారు. ఆ రోజులు విలువైన జ్ఞాపకాలుగా ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. 'దస్ పైసా కా పోస్ట్కార్డు' ఈ రోజుల్లో ఎం



తో ప్రాధాన్యతను కలిగిన పుస్తకమన్నారు. ఇప్పటి వేగవంతమైన వాట్సాప్ సందేశాలతో పోలిస్తే, అప్పటి ఉత్తరాలు హృదయాలను కదిలించేవన్నారు. సమాచార సాంకేతికత అత్యంత వేగంగా పెరిగిన ఈ యుగంలో మనషుల మధ్య దూరం మాత్రం పెరిగిపోతూనే ఉందన్నారు. ప్రస్తుతం పుస్తకాలు చదవడం, నాటకాలు చూడడం లాంటి అభిరుచులు తగ్గిపోతున్నాయని చెప్పారు. ఈ సమయంలో ఈ పుస్తకాన్ని తీసుకురావడం నిజంగా ఒక సాహసమే అన్నారు. ఈ పుస్తకం శీర్షికే మన మదిలో మర్చిపోయిన భావోద్వేగాలను మళ్లీ జ్ఞప్తికి తెస్తుందన్నారు. డిజిటలైజేషన్ మన జీవన శైలిని వేగవంతం చేసిందన్నారు. కానీ, మానవ సంబంధాలు అంతంత మాత్రమేనన్నారు. ఈ పుస్తకం మనం కోల్పోయిన విషయాలను గుర్తు చేస్తుందన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం

- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి




**హయత్ నగర్, జూన్ 30 (జనంసాక్షి):** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్‌లో ఎల్.బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి మార్నింగ్ వాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యల ను వారి దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో ఉన్న పార్కు లను ఆధునికీకరణ చెయ్యాలని, పార్క్ కంపౌండ్ వాల్ కూలి పోయింది దానిని నిర్మించాలని, బి.టీ. రోడ్ల స్థానంలో బ్లాక్ టాప్ రోడ్లు వెయ్యాలని వారు కోరారు. వర్షపు నీరు పోవడానికి ఔట్ లేక ఇండ్ల లోకి వరద నీరు రావడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడు తూ పార్కు లను తప్పకుండా ఆధునీకీక రణ చేస్తా మని వారు హామీ ఇచ్చారు. నూతన రోడ్ల నిర్మాణం విషయంలో అధికా రులతో చర్చించి నూతన రోడ్లు నిర్మిస్తామని వారు తెలియజేశారు. వర్షపు నీరు పోవడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామని వారు అన్నారు. "నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం", పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబో యిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, కాలనీవాసులు భాస్కర్‌చారి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**ఉప్పల్ జూన్ 30 (జనంసాక్షి):** ఉప్పల్లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. నాగోల్‌లోని జైపూరీ కాలనీకి చెందిన చింతకింది సంపత్ (25) అనే ప్రైవేటు ఉద్యోగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సోమవారం ఉదయం కళాశాల బస్సు టైర్ల క్రింద పడ్డాడు. వెంటనే స్థానికులు ఉప్పల్‌లోని ప్రయివేటు హాస్పిటల్‌కి తరలించేలోపు చనిపోయాడు. ఉప్పల్ పోలీసులు నమోదు చేసుకుని మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి విచారణ చేపట్టారు.

## ఇన్వెస్టిట్యూర్ వేడుకను నిర్వహించిన ప్రీమియా అకాడమీ



**ఖైరతాబాద్, జూన్ 30 (జనంసాక్షి) :** ప్రతి అభ్యాసకుడిలో స్థిరత్వం, బాధ్యతలోతైన శ్రద్ధను పెంపొందించడానికి కట్టుబడి ఉన్న ప్రగతిశీల విద్యా సంస్థ ప్రీమియా అకాడమీ తమ ఇన్వెస్టి ట్యూర్ వేడుకను నిర్వహించింది. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ కొత్త విద్యార్థి నాయక త్వ మండలిని నియమించినట్లు ప్రకటించింది, ఇక్కడ 30 మంది విద్యార్థి నాయకులకు స్కూల్ పీపుల్ లీడర్(ఎస్పిఎల్), అసిస్టెంట్ ఎస్పిఎల్, స్పోర్ట్స్ కెప్టెన్, వైస్-కెప్టెన్, మినిస్టర్స్, హౌస్ కెప్టెన్స్ , జూనియర్ ప్రిఫెక్ట్‌లతో సహా కీలక బాధ్యతలు అప్పగించ బడ్డాయి. ప్రతి విద్యార్థి తమ బ్యాడ్జ్, సాష్‌ను గౌరవంగా అందుకున్నారు. ఇది కేవలం ఒక హెూదా మాత్రమే కాకుండా తమ సహచరులకు సేవ చేయడానికి, సంస్థ యొక్క విలువలను నిలబెట్టడానికి నిబద్ధతను సూచి స్తుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా 11 మరియు 12 తరగతుల విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం అందించడా నికి అంకితమైన సంస్థ, ఐలవ్ మండేస్ వ్యవస్థాపకురాలు మాలా మేరీ మార్టినా హాజ రయ్యారు. ఆమె ఉద్దేశపూర్వక కెరీర్ ఎంపికలు, సాంప్రదాయ మార్గాలకు మించి అభిరు చులను కనుగొనడంపై తన ఆలోచనలతో అందరికీ స్ఫూర్తి నిచ్చారు. ప్రీమియా అకాడమీ వ్యవస్థాప కురాలు, ఎండీ సింధూరి రెడ్డి, ప్రిన్సిపాల్ త్రిప్తి రావు, వ్యవస్థాపక బృందంలోని ఇతర సభ్యులు కూడా ఈ ఇన్వెస్టిట్యూర్ వేడుకలో పాల్గొన్నారు.

## రిసార్ట్స్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వివాహిత జంట



**ఉప్పల్ జూన్ 30 (జనంసాక్షి):** రామంతాపూర్‌లోని కేసీఆర్ నగర్‌లో తమ కుటుంబాలతో కలిసి నివాసం ఉంటున్న బాల సుధాకర్ (39), పసాలా సుష్మిల (35) ఇరు కుటుంబాల్లో వీరి మధ్య సంబంధం ఉందనే అనుమానాలు ఉండ డంతో, మనస్తాపానికి గురై ఇరువురు సూసైడ్బీ.బిబీనగర్ మండల పరిధిలోని రిసార్ట్స్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వివాహిత జంట. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా బొంరాస్ పేట ఎంపీడీవో వినోద్ గౌడ్ పదవి విరమణ కార్యక్రమం



**బొంరాస్ పేట,జూన్ 30(జనంసాక్షి):** బొంరాస్ పేట మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన వినోద్ గౌడ్ పదవి విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యాలయ సిబ్బంది శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈయన మే 22న ఎంపీడీవోగా విధుల్లో చేరాడు. పదవి విరమణ కార్యక్రమంలో ఇన్చార్చి ఎంపీడీవో వెంకన్ గౌడ్,సీనియర్ అసిస్టెంట్ గోపాల కృష్ణ,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ



**యాచారం, జూన్ 30 (జనంసాక్షి):** ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకే రాత పుస్తకాలు పంపిణీ చేసినట్లు యువజన సంఘం నాయకులు మస్కు యాదగిరి అన్నారు. సోమవారం తమ్మలోని గూడ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన మస్కు యాదగిరి ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో 80 మంది విద్యార్థులకు టీచర్లతో కలసి రాత పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం బాలకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులు విద్యాభివృద్ధిలో తోడ్పాటు అందించేందుకు యువజన సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతిని కోరి రాత పుస్తకాల పంపిణీకై యాదగిరి ముందుకు రావడం ప్రశంసనీయం అభినం దనీ యం అన్నారు. యాదగిరికి కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. కార్యక్ర మంలో టీచర్లు, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఏఏపీసి సభ్యులు, యువ జన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుంది

- జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి




**మోమిన్ పేట జూన్ 30 (జనంసాక్షి):** నేటి సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని మోమిన్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మహమ్మద్ షఫీ ఉపాధ్యాయులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి విధులునిర్వహిస్తూవిద్యార్థులకు ఉపాధ్యాయులకు సమాజంలో అందరి మన్నలను పొందిన వారు శ్రీ మహమ్మద్ షఫీ అని కొనియాడారు సమాజంలోని అందించి పేద ప్రజలు ముందు హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి మహోన్నత వ్యక్తి శ్రీ మహమ్మద్ షఫీ అని ఆయన ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుని కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ బృందం జిన్నారం మలేశం సమ్మయ్య చంద్రశేఖర్ రాములు ఆయా గ్రామాలకు చెందిన పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 26న చౌరంగీ 'మాన్‌సూన్ డ్రీమ్స్'

- ప్రముఖ నర్తకి తనుశ్రీ శంకర్ చే నృత్య ప్రదర్శన





**హైదరాబాద్, జూన్ 30 (జనంసాక్షి):** కళాప్రియులను కనువిందు చేసేందుకు చౌరంగి కళా, సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జూలై 26న నగరం లోని తారమతి బరాదారిలో 'మాన్‌సూన్ డ్రీమ్స్' పేరుతో తనుశ్రీ శంకర్, ఆమె నాట్య బృందం చే నృత్య ప్రదర్శన కలదు. ఇది భారతీయ శాస్త్రీయ నృత్య శైలిని ఆధునికతతో మిళితం చేసిన అనిర్వచనీయ కళా ప్రదర్శన. ఇది ఒక అద్భుతమైన నృత్య రూపంగా చెప్పవచ్చు. సంగీతం, నాట్యం, కథనానికి వినూత్న రూపమిచ్చే ఒక కళా సాయంత్రం. ఇది ఒక ప్రదర్శన మాత్రమే కాదు. ఇది మన భావాలు, సంప్రదాయాలు, ప్రకృతితో అనుబంధాన్ని చక్కగా చూపించే ఒక ఉత్సవం. అద్భుతమైన ఈ నృత్య ప్రదర్శనకు ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాల్సిందే.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పచ్చదనంతో పల్లెలన్నీ కళకళలాడాలి

- వికారాబాద్ జిల్లా ఎస్ఈడిఆర్ డీసీఓ నాగార్జున







**మోమిన్ పేట జూన్ 30(జనంసాక్షి):** పచ్చదనమే ప్రగతికి మెట్లు గ్రామాల్లోని పల్లెలన్నీ పచ్చదనంతో కళకళలాడాలని ఎస్‌సిడిఆర్‌డిసి ఓ నాగార్జున పేర్కొన్నారు సోమవారం మోమిన్ పేట మండల పరిధిలోని మేక వనంపల్లి పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు లాంటివని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు మొక్కలు నాటడం వల్ల రేపటిచడానికి మంచి గాలితో పాటు భూగర్భ జలాలు పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు సహకార సంఘ సభ్యులు తమ ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటాలని ఆయన సూచించారు డిసిసిబి డైరెక్టర్ మేక వనంపల్లి సహకార సంఘం చైర్మన్ పట్లోళ్ల అంకిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రకరకాల మొక్కలు నాటినట్లయితే భవిష్యత్తులో రకరకాల పండ్లు లభిస్తాయని కాలుష్యాన్ని నియంత్రించవచ్చు అని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్ట్రక్టర్ కిరణ మయి జూనియర్ ఇన్స్ట్రక్టర్ మహమూద్ అలీ సహకార సంఘం వైఫ్ చైర్మన్ బొబ్బిలి వినయ్ కుమార్ సంఘ సభ్యులు టేకులపల్లి రాజు బోయిని శేఖర్ సోమిరెడ్డి గోపాల్ రెడ్డి పార్వతమ్మ బాగయ్య సహకార సంఘం సీఈవో మొహమ్మద్ జహంగీర్ సిబ్బంది యాదయ్య కృష్ణ పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు వెళ్లాలి

- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన
- కార్య నిర్వాహక అధ్యక్షులుగా బుక్క వేణుగోపాల్ కు ఘన సన్మానం



**రాజేంద్రనగర్, జూన్30(జనంసాక్షి):** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్య నిర్వాహక అధ్యక్షులుగా బుక్క వేణుగోపాల్ పటేల్ ఎన్నిక కావడంతో ఆయన నివాసానికి మున్నూరు కాపు కులస్తులు అభిమానులు, నాయకులు పోటెత్తారు. సోమవారం చౌదరిగూడ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మల్చలం లింఘమయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రం లో బీసీల జనగణలలో ప్రథమ స్థానంలో అన్ని సామర్థ్యాలతో మున్నూరుకాపులు ఉన్ననూ వారిని రాజకీయాల్లో ఎదగనీయకుండా కొందరు కుట్రలు పన్నుతూ తొక్కేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తర తెలంగాణలో భాజపా పోటీ చేసిన ఎమ్మెల్యేలు ఎంపీ ల గెలుపులో మున్నూరు కాపులు ప్రధాన పాత్ర పోషించారని ఆయన తెలిపారు. వివిధ పార్టీల జయ అపజయాలలో మున్నూరు కాపుల పాత్ర కీలకమని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ వారి కులగనన పేరుతో వారి ఓట్లను కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించి కుట్రలు పన్నుతున్నారని, దీనిపై నూతన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా పురుషోత్తం రావు , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ల ఆదేశాలతో రాజధానిలో బహిరంగ సభ నిర్వహించి బీసీలను అణచివేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తామని మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. బుక్క వేణుగోపాల్ ని సన్మానించిన వారిలో ఉపాధ్యక్షులు మల్చలం వెణు, మున్నూరు కాపు కమిటీ సభ్యులు మల్చలం బిక్షపతి ,ఎం. మహేష్ ,ఎం.శ్రీకాంత్ ,ఎం.చిన్నబాబు ,ఎం.అనిల్, పొగాకు సిద్దు,ఎం. రాజశేఖర్, ఏపూరి పవన్ కుమార్, బూరుకుంటా సంజీవ పటేల్ ,నానవల్ల కుమార్ యాదవ్ , దుర్గ సత్యయ్య , డి. నాగేశ్వర్ రావు ఉన్నారు.

## పౌర హక్కులపై అధికారుల అవగాహన సదస్సు




**అల్వాల్, జూన్ 30(జనంసాక్షి):** అల్వాల్ మండలంలోని కొత్తబస్తీ వెంకటాపురంలో అంబేద్కర్ కమిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ ము ఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేప డుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. "దళిత, గిరిజనుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పౌర హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి" అని ఆయన సూచించారు. కార్యక్రమంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమ్యశ్రీ పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక చట్టం) సభ్యుడు శరణ్ గిరి దుంపల ఈ సమావేశానికి ముఖ్య నిర్వాహకుడిగా వ్యవహరించారు. అంబేద్కర్ సంఘాల సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పౌర హక్కులపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతగానో ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్తోనే పేదలకు న్యాయం



**రాజేంద్రనగర్, జూన్30 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు పూర్తి న్యాయం జరుగుతుందని నార్సింగ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో వట్టినగుల్లపల్లి లోన్ 2వ వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధి దారుడు దరా రాజు, పడేలా మల్లేష్ పడేలా లలితలు పునాది వేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమి స్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ ప్రజలకు అండగా నిలుస్తు న్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లచ్చిరాం, కాంగ్రెస్ నాయకులు బి.రాము, బి అభిలాష్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

- విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు



**తలకొండపల్లి జూలై01(జనంసాక్షి):** విద్య ద్వారానే సమాజంలో సమాన త్వం లభిస్తుందని,పేద విద్యార్థులకు బాసటగా ఉండాలనే లక్ష్యంతో సే వా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు అన్నారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్త కాలు, పెన్సిల్,పెన్నులు అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 31 ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.ఈ పాఠశాలలో సుమారు 46 మంది విద్యార్థులకు ఈ సంవత్సరం నోటు పుస్తకాలు,విద్యా సామాగ్రి, అంగన్వాడి విద్యార్థులకు పలకలు అందిస్తున్నామని మని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ మా విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చెర్మన్ స్రవంతి,ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, హేమలత,అంగన్వాడి సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## జూలై 11న కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ముకొనుటకు బహిరంగ వేలం

- ఆలయ ఈవో వి నరేందర్

**మోమిన్ పేట జూన్ 30(జనంసాక్షి):** శ్రీ సద్గురు శంకర భారతి, శనేశ్వర స్వామి వారి దేవస్థానం,ఎనకతల వికారాబాద్ జిల్లా నందు జూలై 11న శుక్రవారం 11:30 గంటలకు కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకోనుటకు బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి ఉన్న వారు 10,000 వేల డిపాజిట్ చెల్లించి నేరుగా పాటలో పాల్గొనగలరని ఇ.ఓ వి. నరేందర్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.